కానీ, ఒక విశ్వాసికి దైవప్రసన్నత పొందే ప్రతిపనీ మంచిపని. దైవాగ్రహానికి గురయ్యే ప్రతిపనీ చెడ్డపని. ఒక విశ్వాసి ఈ ప్రపంచంలో వ్యక్తిగత ప్రయోజనం లేకపోయినా మంచిపనిని మంచిపనిగానే భావిస్తాడు. ఆ పని చేయడానికి ఆసక్తి చూపిస్తాడు. పరలోకంలో దేవుడు తనకు తగిన ప్రతిఫలం ప్రసాదిస్తాడని నమ్ముతాడు. అదే నిజమైన సాఫల్యంగా విశ్వసిస్తాడు. అదేవిధంగా కేవలం ప్రాపంచిక ప్రలోభాలకు గురయి చెడుపని పట్ల మొగ్గుచూపడు. ఈ తాత్కాలిక ప్రపంచంలో శిక్ష తప్పించుకున్నా, పరలోకంలో దేవునికి జవాబు చెప్పుకోవాలన్న భయం వారిని పట్టి ఆపుతుంది.

వారు ఇలా అంటారు, “జీవితం అంటే కేవలం మన ఈ ప్రాపంచిక జీవితం మాత్రమే. ఇక్కడే మన మరణం, ఇక్కడే మన జీవనం. కాలపరిభ్రమణం తప్ప, మనలను ఏదీ చంపలేదు.” వాస్తవంగా ఈ విషయానికి సంబంధించిన జ్ఞానమేదీ వారివద్ద లేదు. వారు కేవలం ఊహ ఆధారంగా ఈ మాటలు అంటున్నారు. స్పష్టమైన మా వాక్యాలను వారికి వినిపించినప్పుడు, “నీవు సత్యవంతుడవే అయితే, మా తాత ముత్తాతలను లేపి తీసుకురా” అనేది తప్ప వారి వద్ద మరొక తర్కం ఏదీ ఉండదు. దివ్యఖుర్ఆన్ 45 : 24

## మరణానంతర జీవితంపై విశ్వాసంలోనే నిజమైన న్యాయం ఉంది

దేవుడు మనుష్యులను సృష్టించి, వారి ఆచరణలకు వారినే బాధ్యులు చేసాడు. ఈ ప్రపంచంలో మనకు మంచివారు కష్టనష్టాలకు గురవ్వడం, దుర్మార్గులు జీవితంలో బాగా బతకడం కనబడుతుంది. దుర్మార్గుల చేతుల్లో అమాయకులు బాధలకు గురవుతుంటారు. దుర్మార్గులు, నేరస్తులు ఈ ప్రపంచంలో చేసిన నేరాలకు, పాపాలకు నష్టానికి బదులు లాభాలు పొందుతున్నట్లు కూడా కనబడుతుంది. మంచివారికి తగిన బహుమతి, చెడ్డవారికి తగిన శిక్ష లభించే మరణానంతర జీవితమే లేనట్లయితే ఇక న్యాయం లేనట్లే. దేవుడు మనిషికి బాధ్యతలను గుర్తు చేసే ఆత్మసాక్షితో సృష్టించడం, ప్రవక్తలను పంపి వారికి మార్గదర్శనమివ్వడంలో ఇక అర్థమే ఉండదు.

కచ్చితంగా తూచేటటువంటి తరాజులను మేము ప్రళయంనాడు ఏర్పాటు చేస్తాము. ఏ వ్యక్తికైనా రవ్వంత అన్యాయం కూడ జరగదు. ఎవరైనా ఆవగింజంత పనిని చేసి ఉన్నా, దానిని మేము ముందుకు తీసుకువస్తాము. లెక్క చూడటానికి మేమే చాలు. (దివ్యఖుర్ఆన్ 21 : 47)

దేవుడు అత్యున్నత న్యాయశీలం కలిగినవాడు. తన సృష్టిలో ఆయన న్యాయాన్ని నెలకొల్పుతాడు. ఎవ్వరూ దేవుని నుంచి తప్పించుకోలేరు. అందువల్ల ఇస్లామ్ మరణానంతర జీవితం పట్ల దృఢమైన విశ్వాసాన్ని కోరుతుంది. మృత్యువు ఎలా తప్పనిసరిగా వస్తుందో మరణానంతర జీవితం కూడా అంతే తప్పనిసరి. అందువల్ల దైవప్రసన్నత కోసం ప్రయత్నించడం జీవితలక్ష్యం కావాలి.

తృప్తి చెందిన మనసా! పద నీ ప్రభువు సన్నిధికి, నీకు లభించే సత్ఫలానికి ఆనందిస్తూ, మరియు నీ ప్రభువునకు ఇష్టమైన దానివై. చేరిపో పుణ్యాత్ములైన నా దాసులలో, ప్రవేశించు నా స్వర్గంలో. (దివ్యఖుర్ఆన్ 89 : 27-30)

## ముగింపు

ఓ మానవుడా! పరమదాత అయిన నీ ప్రభువును గురించి ఏ విషయం నిన్ను మోసంలో పడవేసింది? ఆయనే నిన్ను సృష్టించాడు, ఎలాంటి లోపం లేకుండా నిన్ను తీర్చిదిద్దాడు, నిన్ను తగిన రీతిలో పొందికగా రూపొందించాడు, తాను తలచిన ఆకారంలో నిన్ను క్రమబద్ధంగా మలిచాడు. ఎంతమాత్రం కాదు, (అసలు విషయమేమిటంటే) మీరు శిక్ష ప్రతిఫలాలు లేవని తిరస్కరిస్తున్నారు. (దివ్యఖుర్ఆన్ 82 : 6 - 9)


మృత్యువు తప్పదు. జీవితలక్ష్యం కేవలం ఒకే ఒక్క దేవుడిని ఆరాధించడం. సదాచరణలు చేయడం, దుర్మార్గానికి దూరంగా ఉండడం. మనం ఇక్కడ చేస్తున్న పనుల ఆధారంగానే మన భవిష్యత్తు నిర్ణయమవుతుంది. కాబట్టి ప్రపంచంలో మనకు దొరికిన సమయాన్ని, అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వర్గంలో శాశ్వతస్థానం పొందవచ్చు. లేకపోతే, మనకు లభించిన సమయాన్ని, అవకాశాలను వ్యర్థం చేసుకుని నరకాగ్నికి గురికావచ్చు.

నిశ్చయంగా సజ్జనులు సుఖసంతోషాలలో తేలియాడుతూ ఉంటారు. నిస్సందేహంగా దుర్జనులు నరకానికి పోతారు.
(దివ్యఖుర్ఆన్ 82 : 13-14)

సంప్రదించండి
ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్
040 - 6832 7832 - Hyderabad

మౌలిక విషయాలు
తెలుసుకుందాం

040 - 6832 7832
Toll Free 1800 572 3000
www.discovertruepath.com
You Tube : DiscoverTruePath



ఇస్లామ్‌లో

# మృత్యువు మరణానంతర జీవితం

“ప్రతి ఒక్కరు మరణించక తప్పదు”
దివ్యఖుర్ఆన్ 29: 57

తృప్తి చెందిన మనసా! పద నీ ప్రభువు సన్నిధికి, నీకు లభించే సత్ఫలానికి ఆనందిస్తూ, మరియు నీ ప్రభువునకు ఇష్టమైన దానివై. చేరిపో పుణ్యాత్ములైన నా దాసులలో, ప్రవేశించు నా స్వర్గంలో. (దివ్యఖుర్ఆన్ 89 : 27-30)

ఇస్లామ్ దృష్టిలో ఒక వ్యక్తి మరణానంతర జీవితం లేదా పరలోక జీవితం అన్నది ఇహలోకంలో ప్రస్తుతం గడిపిన జీవితంపై ఆధారపడి ఉంటుంది.

మరణానంతర జీవితం మనిషిని దేవుడు తిరిగి బతికించిన తర్వాతి నుంచి ప్రారంభమవుతుంది. దీనిని పునరుద్ధానదినంగా భావించవచ్చు. ఆరోజు దేవుడు అందరినీ తిరిగి బతికించి నిలబెడతాడు. ఆ వెంటనే ప్రతి ఒక్కరు కంపించిపోయే పరిస్థితి ఎదురవుతుంది. ప్రపంచంలో వారి ఆలోచనలు, ఆచరణలు, మంచిచెడులు, జీవితంలో మంచిపనులు చేయలేకపోవడం ఇవన్నీ వారి ముందుకు వస్తాయి. అది తీర్పుదినం. ఆరోజున మనిషి ప్రపంచంలో యుక్తవయస్కుడైన తర్వాతి నుంచి పూర్తి రికార్డు దేవుని సమక్షంలో ఉంటుంది. దేవుడు తన కారుణ్యం, న్యాయశీలం ఆధారంగా ప్రతి ఒక్కరి మంచిచెడులను తూకం వేస్తాడు. అనేక చెడులను క్షమించవచ్చు. అనేక మంచిపనులను ఎన్నోరెట్లు పెంచవచ్చు. సదాచరణల్లో అగ్రగామిగా ఉన్నవారికి ఉదారంగా బహుమతి లభించవచ్చు. అలాగే దుర్మార్గంగా చెడుపనులకు పాల్పడినవారు చేసిన మంచిపనులకన్నా చెడులు ఎక్కువగా ఉంటే వారిని శిక్షించవచ్చు. ఈ తీర్పుదినాన సాఫల్యం పొందినవారు స్వర్గానికి వెళతారు. శాశ్వత సౌభాగ్యాలు వారికక్కడ లభిస్తాయి. శిక్షకు గురయినవారు నరకానికి పోతారు. అక్కడ నరకాగ్ని శాశ్వతంగా పొందుతారు.

ఏదీ, ప్రళయం ఇంకా మా మీదకు రావటంలేదేమిటీ? అని అవిశ్వాసులు అంటారు. వారితో ఇలా అను, "అగోచర విషయజ్ఞాని అయిన నా ప్రభువు సాక్షిగా! అది మీ మీదకు తప్పకుండా వస్తుంది. రవ్వంత వస్తువైనా సరే ఆయనకు ఆకాశాలలోనూ గోప్యంగా లేదు, భూమిపైనా గోప్యంగా లేదు. రవ్వకంటే పెద్దదైనా సరే దాని కంటె చిన్నదైనా సరే అంతా ఒక స్పష్టమైన దస్త్రములో వ్రాయబడి ఉన్నది." విశ్వసించి, సత్కార్యాలు చేసిన వారికి అల్లాహ్ మంచి ప్రతిఫలం ఇవ్వటానికి ఈ ప్రళయం వస్తుంది, వారికి క్షమాభిక్ష లభిస్తుంది, గౌరవప్రదమైన ఉపాధి సిద్ధిస్తుంది. మా వాక్యాలను అగౌరవపరచటానికి విశ్వప్రయత్నాలు చేసిన వారికి తీవ్రమైన, బాధాకరమైన శిక్షపడుతుంది. (దివ్యఖుర్ఆన్ 34 : 3-5)

## మరణానంతర జీవితంపై విశ్వాసం - అవసరం

మరణానంతర జీవితంపై విశ్వాసం అన్నది ప్రవక్తలందరి బోధనల్లోను కనబడుతుంది. ముస్లిమ్ ఈ విశ్వాసాన్ని కలిగి ఉండడం అన్నది అత్యంత అవసరం. మనం ఏ పనయినా చేస్తున్నప్పుడు ఖచ్చితంగా ఆ పని వల్ల లాభనష్టాలను బేరీజు వేసుకుంటాం. నిరుపయోగమైన పని అనవసరమైనదిగా భావిస్తాం. ఆ పని చేయడానికి సమయం వ్యర్థం చేయడమెందుకు అని భావిస్తాం. అదేవిధంగా, ఏదైనా పనివల్ల నష్టం లేకపోతే ఆ పని తప్పించుకోడానికి ప్రయత్నించం. ఏదన్నా పని ప్రయోజనకరమైనదిగా భావిస్తే ఆ పని చేయడానికి ఉత్సాహం చూపిస్తాం. ప్రయోజనం విషయంలో సందేహాలు ఉంటే, మన వైఖరి కూడా అదేవిధంగా డోలాయమానంగా ఉంటుంది. పిల్లవాడు తన చేతిని మంటలో ఎందుకు పెడతాడు? అది కాలుతుందని తెలియదు కాబట్టి. పాఠాలు చదవనని ఎందుకు మారాం చేస్తాడు? చదువు వల్ల లభించే ప్రయోజనాల అవగాహన లేదు కాబట్టి.

## మరణానంతర జీవితంపై విశ్వాసం ఆధారంగా మనుష్యులు మూడు రకాలు

**మొదటి రకం** : అస్సలు మరణానంతర జీవితాన్ని విశ్వసించనివారు. ఇక్కడ ప్రపంచంలోని జీవితం ఒక్కటే ఉందని భావించేవారు. కాలం తప్ప మరేమీ తమను ఏమీ చేయలేదని భావించేవారు. ఇలాంటి వారు ఏదన్నా ఇక్కడ ప్రయోజనకరంగా ఉంటే అది తమకు మంచిదనుకుంటారు. ఏదన్నా నష్టదాయకంగా ఉంటే చెడనుకుంటారు.

**రెండవ రకం** : మరణానంతర జీవితాన్ని నిరాకరించరు కానీ, ఎవరో ఒకరు సిఫారసు చేసి, మధ్యవర్తిత్వం వహించి తమ పాపాలను ప్రక్షాళన చేయిస్తారని నమ్ముతారు. ఇలాంటి వారిలో కొందరు తాము దేవుడు ఎన్నుకున్న ప్రజలమని భావిస్తారు. ఎన్ని ఘోర పాపాలు చేసినా తమకు కేవలం నామమాత్రంగా శిక్ష పడుతుందని భావిస్తారు. ఈ భావన వల్ల వారిలో నైతిక దివాళాకోరుతనం చోటు చేసుకుంటుంది. అందువల్ల ఇలాంటి వారి వ్యవహారశైలి కూడా మరణానంతర జీవితాన్ని వ్యతిరేకించేవారి వ్యవహారశైలి మాదిరిగానే ఉంటుంది.

**మూడవ రకం** : మరణానంతర జీవితాన్ని విశ్వసిస్తారు. తమకు ప్రత్యేక హోదా ఏదో ఉందని భావించడమూ జరగదు. ఎవరో తమకు సిఫారసు చేస్తారన్న నమ్మకమూ ఉండదు. అందువల్ల తమ ఆచరణలకు తామే బాధ్యులమని నమ్ముతారు. మరణానంతర జీవితంపై ఈవిధమైన నమ్మకం గొప్ప నైతికబలాన్నిస్తుంది. ఫలితంగా వారు సన్మార్గాన్ని తప్పుతున్నట్లు ఏమాత్రం అనుమానం కలిగినా వారి వ్యక్తిత్వంలో రూపుదిద్దుకున్న ఈ నమ్మకం వారిని చెయ్యిపట్టి ఆపుతుంది. వారిని ఆపడానికి ఏ చట్టమూ లేకపోయినా, ఏ కోర్టు వారిని నిరోధించపోయినా, వారిపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రజాభిప్రాయం ఏదీ లేకపోయినా వారి వ్యక్తిత్వంలో ఉన్న ఈ నమ్మకం వారిని ఆపుతుంది.

వారి వ్యక్తిత్వంలో రూపుదిద్దుకున్న ఈ నమ్మకం నిషిద్ధ ఆచరణలకు దూరంగా ఉండేలా ప్రోత్సహిస్తుంది. పొరబాటున ప్రలోభాలకు, ఆకర్షణలకు, ఆకాంక్షలకు లొంగిపోయి ఎప్పుడన్నా ఏదన్నా తప్పు జరిగినా వెంటనే గుర్తించి క్షమాభిక్ష అర్థిస్తారు. పశ్చాత్తాపపడతారు. అలాంటి తప్పు మళ్ళీ చేయబోమని దేవుని ముందు మొరపెట్టుకుంటారు. కేవలం ఈ ప్రపంచ జీవితంలో ఎదురయ్యే లాభనష్టాలను మాత్రమే పరిగణనలో తీసుకునే వ్యక్తి ప్రయోజనం లేనప్పుడు మంచిపనులు చేయడానికి ఆసక్తి చూపించడం తక్కువ. అలాగే ఈ ప్రపంచంలో తనకు నష్టం కలిగించని చెడ్డపనులు చేయకుండా ఉండడం కూడా జరగదు.

కానీ, మరణానంతర జీవితాన్ని విశ్వసించే వ్యక్తి ప్రాపంచిక లాభనష్టాలను తాత్కాలికమైనవిగా భావిస్తాడు. పరలోక జీవితాన్ని నాశనం చేసుకోరాదని భావిస్తాడు. పరలోకజీవితంపై విశ్వాసం మనిషిని మంచిపనులు చేసేలా ప్రోత్సహిస్తుంది. చెడులనుంచి ఆపుతుంది. ప్రాపంచిక వ్యవహారాల్లో నష్టం ఎదురైనా పట్టించుకోడు.

చెడులకు పాల్పడినవారు, తమనూ, విశ్వసించి మంచి పనులు చేసేవారినీ మేము సమానంగా చేస్తామనీ, వారి జీవన్మరణాలు ఒకే విధంగా ఉండేలా చేస్తామనీ అనుకుంటున్నారా? వారు చేసే నిర్ణయాలు చాలా చెడ్డవి. అల్లాహ్ ఆకాశాలనూ, భూమినీ సత్యంతో సృజించాడు, ప్రతి ప్రాణికీ దాని సంపాదన ప్రకారం ప్రతిఫలం ఇవ్వాలని సృజించాడు. ప్రజలకు అన్యాయం ఎంత మాత్రం జరగదు. దివ్యఖుర్ఆన్ 45 : 21-22

ఈ రెండు రకాలమనుష్యుల జీవితాల్లో చాలా భేదం ఉంటుంది. ఒక రకం మనుష్యులకు మంచి చేయడం అన్నది ఈ ప్రపంచానికి సంబంధించిన వ్యవహారం మాత్రమే. ఉదాహరణకు ధన సంపదలు, ఆస్తులు, ప్రజలగుర్తింపు, కీర్తి ప్రతిష్ఠలు, అధికార హోదాలు, ప్రాపంచిక సౌఖ్యాలు వగైరా మాత్రమే జీవిత లక్ష్యాలవుతాయి. ఈ లక్ష్యాలు సాధించడానికి ఏం చేయడానికైనా, ఎంత క్రౌర్యానికి పాల్పడడానికైనా, అన్యాయాలకు ఒడిగట్టడానికైనా వెనుకాడకపోవచ్చు.